PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 178 | 03 శనివారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## మీరు మా ఏపీ ముద్దుబిడ్డ”

### అనంత్ అంబానీని ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు

మదనపల్లెలో రూ.లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన

నన్ను ఏపీ బిడ్డగా చూడాలంటూ అనంత్ అంబానీ భావోద్వేగ ప్రసంగం

ఎమోషనల్ గా స్పందించిన చంద్రబాబు

కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి నిర్మల, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ భాగస్వామ్యం కావాలని సీఎం ఆకాంక్ష“అనంత్ అంబానీ... మీరు ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డ” అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అహార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది.



## ఉక్రెయిన్ వార్‌ను ఆపే మంచి ఆలోచనలు మోదీ వద్ద ఉన్నాయి:



పుతిన్ ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించే అంశంపై ప్రధాని మోదీ వద్ద మంచి ఐడియాలు ఉన్నాయంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఉమ్మడి అంగీకారం ద్వారా యుద్ధాన్ని ఆపే ఐడియాలు మోదీ వద్ద ఉన్నట్లు పుతిన్ తెలిపారు. తనతో భేటీ అయిన ప్రతిసారి యుద్ధాన్ని ఆపే అంశం గురించి ఆయన చర్చిస్తుంటారని పుతిన్ పేర్కొన్నారు. మాస్కో: ప్రధాని మోదీని పుతిన్(ఫ్రాబ్‌అల) ప్రశంసించారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించే అంశంపై ప్రధాని మోదీ వద్ద మంచి ఐడియాలు ఉన్నాయంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఉమ్మడి అంగీకారం ద్వారా యుద్ధాన్ని ఆపే ఐడియాలు మోదీ వద్ద ఉన్నట్లు పుతిన్ తెలిపారు.తనతో భేటీ అయిన ప్రతిసారి యుద్ధాన్ని ఆపే అంశం గురించి ఆయన చర్చిస్తుంటారని పుతిన్ పేర్కొన్నారు. వల్దాం ప్రత్యేకమైందని, ప్రపంచ నేతల్లో ఆయన ఒకరు అని, ఆయనతో మంచి సంబంధాలు ఉన్నాయని, స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, వ్యక్తిగతంగానూ మంచి రిలేషన్ ఉందని, ఎక్కడ కలిసినా ప్రతిసారి ఉక్రెయిన్ యుద్ధం ముగింపు గురించి అడుగుతుంటారని పుతిన్ అన్నారు.ఉమ్మడిగా అంగీకరం కుదుర్చుకునే ఐడియాలు ఆయన వద్ద చాలా ఉన్నాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సమయంలోనూ ఉక్రెయిన్ వార్ గురించి మోదీ అడిగారన్నారు. ఇండియా చేపట్టే శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తామని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. చర్చలు, దౌత్యంతో ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించాలని భారత్ చేస్తున్న సూచనలను తాము కూడా అంగీకరిస్తున్నట్లు దిమిత్రీ వెల్లడించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి లోకేష్ లను కలిసిన శ్రీరామ్ చినబాబు

**మదనపల్లె (ప్రజా సీమ) :**



అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలో ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్,ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన మహోత్సవానికి హాజరైన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువమంత్రి నారా లోకేష్ బాబులను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా ముఖ్యమంత్రి ఏమి శ్రీరామ్ ఎలా ఉన్నావ్ అని పలకరించాడు.మంత్రి లోకేష్ బాబుతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాయలసీమను రతనాల సీమగా మార్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా వ్యవసాయ రంగం సరికొత్త పుంతలు తొక్కుతుందని,ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్,సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ మంత్రి నారా లోకేష్,వ్యాపారం దిగ్గజం అనంత్ అంబానీలు ఒకే వేదికపైకి వచ్చిన ఈరోజు మదనపల్లె చరిత్రలో నిలిచిపోతుందని ఆయన వెల్లడించారు.

## రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు: మంత్రి కోమటిరెడ్డి హామీ

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందపడుతున్నాయని విమర్శ
- నల్గొండకు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండ లోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లా డారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తు న్నామని మంత్రి తెలిపారు.

## గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్

- గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా అని కాంగ్రెస్‌ను నిలదీత
- గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య
- ఓటమి తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌పై ఘాటు విమర్శలు
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో హిందూ ఓట్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనం తరం ఆయన మీడియాతో మాట్లా డారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పు కునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని “ధని కుల దేవుడు”గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిత్యం ‘రామ’ నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

## పవన్ కళ్యాణ్ ను కలిసిన సింగిల్ విండో చైర్మన్!

**పుంగనూరు ప్రజా సీమ :**

రాయలసీమ రైజింగ్ గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన కార్యక్రమానికి మదనపల్లి కి శుక్రవారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను పుంగనూరు సింగిల్ విండో చైర్మన్ పగడాల రమణ హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.పుంగనూరు ప్రాంతానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, పుంగనూరు అభివృద్ధికి సహకరించాలని కోరానని పగడాల రమణ ఒక ప్రకటనలో తెలిపారు.



## ఒక మహిళ ఇంటిని ఎలా చక్కదిద్దుతుందో, దేశాన్ని నిర్మల అలా తీర్చిదిద్దుతున్నారు: చంద్రబాబు

మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్,



ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన
హాజరైన కేంద్ర మంత్రి నిర్మల, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, అనంత్ అంబానీ
రూ.లక్ష కోట్ల భారీ అంచనా వ్యయంతో రూపుదిద్దుకోనున్న ప్రాజెక్టు
నిర్మలా సీతారామన్‌ను ఉక్కు మహిళగా అభివర్ణించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒక ‘ఉక్కు మహిళ’ అని, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలతో ముంచెత్తారు. ఓ మహిళ ఇంటిని ఎంత చక్కగా తీర్చిదిద్దగలదో, అదే విధంగా దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మలా సీతారామన్ తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఆమె నాయకత్వ పటిమను గుర్తించే ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక శాఖ వంటి కీలక బాధ్యతలు అప్పగించారని చంద్రబాబు పేర్కొన్నారు.

ఇవాళ, మదనపల్లెలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ, మంత్రి నా అభివృద్ధి చేయనున్నారు. ఇందులో కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడుల ద్వారా మరో రూ.60 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ భారీ ప్రాజెక్టు రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు

- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ
- రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్య

తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు.



# బీజేపీలో చేరిన సీరియల్ నటులు.. ఆహ్వానించిన రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు అక్రమ సంపాదన ఆరోపణలు చేసుకోవడంలోనే మునిగిపోయాయని, సామాన్యుడు ఏం సంపాదించాడని ఎప్పుడైనా పట్టించుకున్నాయా అని ప్రశ్నించారు. వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతిని బయటపెడతామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా ఒక్కరినీ జైలుకు పంపలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వినోద రంగంలోని ప్రముఖులను చేర్చుకోవడం ద్వారా పార్టీ బలోపేతానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చేరికలు జరిగాయి.

# మంచి ఆలోచనలు ఉన్నాయి..

మొదటిపేజీ తరువాయి

ఉక్రెయిన్ విషయంలో మోదీ తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నారని పుతిన్ అన్నారు. అదే సమయంలో యుద్ధానికి ముగింపు రావాలన్న ఆసక్తిని స్పష్టంగా వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో మోదీ చేస్తున్న ప్రయత్నాలకు రష్యా కృతజ్ఞతలు చెబుతోందని పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, పుతిన్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించారు. ఘర్షణలకు పరిష్కారం చూపేందుకు చర్చలు, దౌత్య మార్గమే ముందుకు వెళ్లే దారి అని మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి ప్రయత్నాలకు భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైంది. అప్పటి నుంచి మోదీ పలుమార్లు యుద్ధానికి ముగింపు పలకాలని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు.

# మీరు మా ఏపీ ముద్దుబిడ్డ”...

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం, ముఖ్యమంత్రి స్వయంగా ఆయన వద్దకు వెళ్లి అభినందించి, ఆప్యాయంగా హత్తుకోవడం సభలో ఉన్నవారిని ఆకట్టుకుంది. అంతకుముందు, సభలో ప్రసంగించిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనను ఆంధ్రప్రదేశ్ బిడ్డగా భావించాలని, రాష్ట్ర అభివృద్ధికి తాను ఏం చేయాలో మార్గనిర్దేశం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ఆయన ప్రసంగానికి సభికుల నుంచి విశేష స్పందన లభించింది. అనంత్ ప్రసంగం ముగియగానే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ఆయనను అభినందించారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అనంత్ అంబానీ మాటలపై స్పందించారు. “అనంత్ అంబానీని మన రాష్ట్ర ముద్దుబిడ్డగా భావిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ సంస్థ మరింతగా భాగస్వామి కావాలి” అని వేదికపై నుంచి ప్రకటించారు. మదనపల్లెలో ఏర్పాటు చేయనున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ (+ఎఎ), ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (×ూూ)కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, అనంత్ అంబానీ, మంత్రి నారా లోకేశ్ కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో రూ.40 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, మరో రూ.60 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడుల ద్వారా సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు, ఆధునిక సాగు విధానాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి బాటలు పడతాయని ప్రభుత్వం వివరించింది. కార్యక్రమం అనంతరం ముఖ్య నేతలు మొక్కలు నాటారు. ఉద్యాన రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరం

## -మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎంవి నాయక్

(ప్రజా సీమ)

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్ ఆధ్వర్యంలో ఖాన్సాయిపేట, భట్ పల్లి గ్రామాల్లో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎఫ్ఆర్ఓ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్ పూర్ అటవీ ప్రాంతంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్ కుమార్ తో పాటు మంథని, పెద్దపల్లి రేంజ్ ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.






# మంథని బస్సు డిపోలో ఐక్య కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

## -కార్మికులను ఓట్లు అభ్యర్థించిన జోనల్ నాయకులు

(ప్రజా సీమ)

తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ ల ఐక్య కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 9న జరుగబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కోసం జోనల్ రిజినల్ నాయకుల ఆధ్వర్యంలో మంథని బస్సు డిపోలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కే శంకర్ రెడ్డి, జోనల్ నాయకులు మన్మోహన్, రిజినల్ నాయకులు ఏ వి ఆర్ రెడ్డి, కొమ్మ కొమురయ్య యాదవ్, కాళీదాస్ , సాదుల కిషోర్, మంథని డిపో నాయకులు కర్క కొండల్ రెడ్డి , గంధం రమేష్, శేఖర్, వెంగళ దాసు ఐలయ్య, మునీర్, తిరుపతిలు పాల్గొన్నారు.



# బూడిద గణేష్ ను పరమర్శించిన ప్రజాసంఘాల నాయకులు

## -త్వరగా కోలుకొని కార్మికులకు అండగా నిలవాలన్నా నాయకులు

(ప్రజా సీమ)

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఇటీవల గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకొని తిరిగి మంథని పట్టణంలోని ఇంటికి చేరుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన నివాసానికి ప్రజా సంఘాల నాయకులు వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని గణేష్ కు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బూడిద గణేష్ త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వచ్చి కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు అండగా నిలవాలని ప్రజా సంఘాల నాయకులు ఆకాంక్షించారు. ఆయన చేస్తున్న సేవలు మంథని నియోజకవర్గంలోని కార్మికులకు ప్రజలకు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సురేష్,కెవిపిఎస్ జిల్లా నాయకులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా నాయకుడు బావు రవి, సన్నిహితులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు -అభినందనలు తెలిపిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ

(ప్రజా సీమ)

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో ప్రవేశించి 29 ఏండ్లకే మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయినప్పటి నుండి నేటికీ 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు మంథని మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ, విజేత దంపతులు అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు. 1999లో అజాత శత్రువు, మాజీ స్పీకర్ స్వర్గీయ డి. శ్రీపాద రావు మరణాంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన శ్రీధర్ బాబు 29 ఏండ్లకే 1999 సెప్టెంబర్ 18వ తేదీన జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్టోబర్ 6వ తేదీన వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సమీప టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చందుపట్ల రాంరెడ్డి పై 15 వేలకు పైగా ఓట్ల మెజారిటీ తో మొదటి సారి విజయం సాధించారని వారు కొనియాడారు. అప్పటి నుండి తన 56 ఏండ్లలో 5 మార్లు మంథని ఎమ్మెల్యేగా రెండు మార్లు రాష్ట్ర మంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టారని, ఈ మేరకు తన రాజకీయ జీవితంలోకి అడుగిడీ, మొదటిసారి పొందిన చారిత్రక విజయానికి అక్టోబర్ 6వ తేదీకి విజయవంతంగా 27 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలిపి, శాలువా తో సత్కరించమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకోవడం జరిగిందని వారు తెలిపారు.



### గాంధీ బాటలో వికసిత భారత్.. బాపూజీ ఆశయాలపై

# మోదీ కీలక సందేశం

మొదటిపేజీ తరువాయి

గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు. వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళులర్పించారు. ‘జై జవాన్.. జై కిసాన్’ నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.

### గాంధీ జయంతి వేళ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై

# బండి సంజయ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే “ఇటలీ నేషనల్ కాంగ్రెస్” అని, దీనిని నడిపిస్తున్నది “డూప్లికేట్ గాంధీ కుటుంబం” అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. “డబుల్ ఇంజిన్” సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి: ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని నేతలు దొంగలేనని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ తమ ఆస్తులపై విచారణ కోరుతూ సోమవారం లోగా హైకోర్టుకు లేఖ రాయాలని రఘునందన్ సవాల్ విసిరారు. ఒకవేళ వారు స్పందించకపోతే, తానే స్వయంగా హైకోర్టుకు లేఖ రాస్తానని స్పష్టం చేశారు. అవసరమైతే ముగ్గురం కలిసి సిట్టింగ్ జడ్జికి విచారణ కోసం విజ్ఞప్తి చేద్దామని, తన ఆస్తులపైనా విచారణకు తాను సిద్ధమేనని ప్రకటించారు. ఇటీవల సిరిసిల్ల సభలో కేటీఆర్ ఆస్తుల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయగా, దానికి ప్రతిగా తమ ఇద్దరి కుటుంబాల ఆస్తులపైనా న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ కూడా ఈ అంశాన్ని తెరపైకి తేవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు: మంత్రి కోమటిరెడ్డి హామీ

మొదటిపేజీ తరువాయి

సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమ న్నారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# దేశానికి మహాత్మా గాంధీ,ఎల్.బి శాస్త్రి సేవలు చిరస్మరణీయం

## - చైతన్య సంస్థలో ఘనంగా జయంతి వేడుకలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థచే నడుపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమం మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు లాల్ బహుదూర్ శాస్త్రి,మహాత్మా గాంధీల జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంపీ ఆనందన్ అధ్యక్షత వహించగా విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణ,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి ఎస్ బాబు,సంస్థ జనరల్ సెక్రెటరీల సారధ్యంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఆటలు పాటలు మరియు ఉపన్యాసాలతో మహనీయులను స్మరించుకోవడం జరిగింది.ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ యొక్క అడుగుజాడల్లో నడుస్తూ నాణ్యమైన గౌరవప్రదమైన నిజాయితీతో కూడిన జీవనం గడపాలని సూచించారు.అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్.జి.వీ.ఎస్ బాబు మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పెట్టిన ఒక వ్యక్తి ఐక్యరాజ్యసమితి ఆయన జన్మదినాన్ని అహింసా దినోత్సవంగా జరుపుకునే స్థాయికి ఎదిగిన మహనీయుడు మన మహాత్మా గాంధీ అని కొనియాడారు.సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదంతో పరిపాలన సాగించిన లాల్ బహుదూర్ శాస్త్రి భారతరత్న గురించి పిల్లలకు తెలియజేస్తూ నిజాయితీ నైతి నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం ప్రతిరూపం శాస్త్రి అన్నారుఒక అప్పట్లో రైల్వే శాఖ మంత్రిగా పనిచేసేటప్పుడు రైలు ప్రమాదం జరిగినప్పుడు శాఖలో ఉన్న ప్రముఖమైన ఉద్యోగులతో రాజీనామా చేయించి వారితోపాటు తాను కూడా రైల్వే శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినటువంటి అత్యంత నిజాయితీపరుడన్నారు.దానిని దృష్టిలో పెట్టుకుని తర్వాత ఆయన మన భారత దేశ రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కలిగిందని యుద్ధ సమయంలో ఆయన చూపించిన రాజకీయ చతురత నైపుణ్యం ధైర్యం ఇంత చెప్పినా తీరవన్నారుఇన్స్టిట్యూట్ డైరెక్టర్ కృష్ణ చరణ్ మాట్లాడుతూ మహనీయిుల త్యాగాలు మరువలేనివని వారి అడుగుజాడల్లో నడవాలని పిల్లలకు తెలియజేశారు.ఇసుక నూతనపల్లికి చెందినటువంటి నాగరత్న శంకర్ కుమారుడు కీర్తిశేషులు మణికంఠ జయంతి వేళ సంస్థకు రూ. 10 వేలు విలువచేసే కిరాణా సరుకులు కొనివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం జనార్ధన్,భార్గవి,లక్ష్మి ప్రసన్న,భారతీతోపాటు బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.







## ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన జనసేన నాయకులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మదనపల్లెకి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,మదనపల్లె ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్,అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తదితరులు ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా జనసేన నాయకులను జనసేన అధినేత ఆప్యాయంగా పలకరించారు.ముఖ్యంగా జంగాల శివరామ్ రాయల్ శాలువాతో ఘనంగా సన్మానించి ఉప ముఖ్యమంత్రిపై అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రూపురేఖలను మారుస్తుందన్నారు.కూటమి పాలనలో రాయలసీమ రతనాల సీమగా ఆవిర్భవించనున్నదన్నారు.ఉప ముఖ్యమంత్రిగా సమర్ధవంతంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి పవన్ కళ్యాణ్ బాటలు వేస్తున్నారని కొనియాడారు.పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.





# రాయలసీమను సిరులసీమగా మార్చడమే లక్ష్యం

**మదనపల్లె (ప్రజా సీమ) :**
























- రాష్ట్రాభివృద్ధికి ప్రధాని మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సహకారం అమోఘం
- ఉద్యానరంగ అభివృద్ధితో ఆర్థికాభివృద్ధి ఊతం
- అగ్రికల్చర్ స్కూల్ తో వ్యవసాయ రంగంలో నైపుణ్యాలు పెంచుతాం
- జి.హెచ్.హెచ్,ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన సభలో సీఎం చంద్రబాబు
- రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు శ్రీకారం
- మదనపల్లెలో రెండు బృహత్తర ప్రాజెక్టులకు అంకురార్పణ
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్,సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానికి కేంద్రం అనుమతివ్వాలి
- అనంత్ అంబానీ ఏపీ ముద్దుబిడ్డ అంటూ ముఖ్యమంత్రి ఆలింగనం

కరువుసీమగా పేరున్న రాయలసీమను ని ర ం ల సీమగా మారుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.2024 ఎన్నికల్లో కూటమిని గెలిపించిన మరుక్షణం నుంచి ప్రజలకు మేలు చేయాలనే తలంపుతో ఉన్నామని,దాంట్లో భాగంగానే రాయలసీమ లోని ఎనిమిది జిల్లాలు,ప్రకాశం ,మార్కాపురం జిల్లాల్లోని ఉద్యాన రైతులకు మేలు చేసేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం చుట్టామని చెప్పారు.అన్నమయ్య జిల్లా మదనపల్లెలో శుక్రవారం గ్లోబల్ హార్టికల్చర్ హబ్-జీ.హెచ్.హెచ్,ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్-ఐఎస్ఏకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ,మంత్రి నారా లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు.కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు,ప్రైవేటు పెట్టుబడులతో మరో రూ.60 వేల కోట్లను సమీకరించేలా ప్రణాళికలు రూపొందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్మాగాంధీ ఆశయాన్ని సాకారం చేసే దిశగా రాయలసీమలో చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో కరవుసీమను రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.ఉద్యాన రంగం ప్రాథమిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని,ప్రస్తుతం సుమారు రూ.1.50 లక్షల కోట్ల జీవీఏ అందిస్తున్న ఈ రంగం ద్వారా మరో రూ.లక్ష కోట్ల జీవీఏను సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు.ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా 5,860 గ్రామాలను 201 క్లస్టర్లుగా అభివృద్ధి చేయడంతోపాటు అదనంగా 6 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగును విస్తరించేలా ఈ ప్రాజెక్టులో కార్యాచరణ చేపట్టనున్నామన్నారు .రైతులకు ఉత్పత్తి నుంచి మార్కెటింగ్,ప్రాసెసింగ్,ఎగుమతుల వరకు సమగ్ర మద్దతు అందించడమే హార్టికల్చర్ హబ్ ప్రధాన ఉద్దేశమని సీఎం చంద్రబాబు చెప్పారు.పంటల స్థిరీకరణతో ఏ ట ం ధ ర ల స్థిరీకరణకు చ ర్య లు తీసుకోనున్నామని తెలిపారు .యాపిల్,స్ట్రాబెరీ నుంచి అరటి,ఆవకాడో,కివీ,ఖర్జూరం వరకు వివిధ రకాల ఉద్యాన పంటలకు ప్రోత్సహం అందించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.ఫుడ్ ప్రాసెసింగ్,అగ్రిటెక్,లాజిస్టిక్స్,అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాలను అభివృద్ధి చేసి రైతులకు మేలు చేసే వ్యవస్థలను అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.సీడ్ టు షిప్‌మెంట్ వ్యవస్థల ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించేలా కార్యక్రమాలను అమలు చేయనున్నామని సీఎం వెల్లడించారు.

### సాగునీరందిస్తాం... బంగారం పండించండి

సాగునీరు అందిస్తే రాయలసీమ ప్రజలు బంగారం పండిస్తారని,మార్కెటింగ్ ద్వారా సంపద సృష్టిస్తారని సీఎం పేర్కొన్నారు.హంద్రీ-నీవా,గాలేరు-నగరి తదితర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని,రూ.3,500 కోట్లతో హంద్రీ-నీవా కాలువను పూర్తి చేసి కుప్పం వరకు నీటిని తీసుకెళ్లామని చెప్పారు.వెలిగొండ మొదటి దశను పూర్తిచేసి మార్కాపురానికి,పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటిని అందించామని వివరించారు.మరో రూ.35 వేల కోట్లతో 36 ప్రాధాన్య ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం తెలిపారు.రాయలసీమలో హంద్రీ-నీవా, మడకశిర బ్రాంచ్ కెనాల్,మల్లెమడుగు, బాలాజీసాగర్,అప్పర్ పేరూరు తదితర ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు .వాతావరణ మార్పులు,ఎల్‌నినో వంటి పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగంలో సవాళ్లు పెరుగు తున్నాయని సీఎం అన్నారు.గోదావరిలో ఈ ఏడాది కూడా సుమారు 1,600 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిందని,పట్టిసీమ ద్వారా పదేళ్లలో సుమారు 500 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు తరలించామని తెలిపారు.కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమకు తరలించడం నదుల అనుసంధానం వల్లే సాధ్యమైందన్నారు.వచ్చే ఏడాది పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని సీఎం తెలిపారు.పవర్ గ్రిడ్, రోడ్ గ్రిడ్,డిజిటల్ కనెక్టివిటీ మాదిరిగా వాటర్ గ్రిడ్ అవసరమని చెప్పారు.గోదావరి నుంచి కావేరి వరకు నీటిని అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.గోదావరి-కావేరి అనుసంధానంతో రాయలసీమ కరవు తీరడంతోపాటు దక్షిణాదిలోని 4 రాష్ట్రాల మధ్య నెలకొనే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.రిలయన్స్ సంస్థ సహకారంతో మదనపల్లెలో ఏర్పాటు కానున్న ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా వ్యవసాయం,ఉద్యానవనం,ఆధునిక సాంకేతికత,పరిశోధన,కృత్రిమ మేధ వంటి రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించేలా ఈ సంస్థను తీర్చిదిద్దనున్నట్టు వెల్లడించారు. ఐఐఎంలో మేనేజ్‌మెంట్ నిపుణులు,ఐఐటీలో సాంకేతిక నిపుణులు, ఐఎస్‌బీలో పారిశ్రామిక నైపుణ్యాలు అభివృద్ధి చెందినట్లే ఐఎస్ఏ ద్వారా వ్యవసాయ రంగంలో నాయకత్వ నైపుణ్యాలు కలిగిన నిపుణులను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు.

### ఉక్కు మహిళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రానికి,దేశ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు అందిస్తున్న సహకారాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. అమరావతి,విశాఖ ఉక్కు,పోలవరం తదితర ప్రాజెక్టులకు కేంద్రం సహకరిస్తోందన్నారు.దేశ నిర్మాణంలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.జీఎస్టీ నెక్స్ట్‌జెన్ సంస్కరణలు,డీబీటీ ద్వారా సంక్షేమ పథకాల్లో పారదర్శకత,ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల ద్వారా దేశాన్ని బలోపేతం చేస్తున్న ఉక్కు మహిళ నిర్మలా సీతారామన్ అని సీఎం అన్నారు.ఓ మహిళే ఇంటిని చక్కగా తీర్చిదిద్దే సత్తా మహిళకు మాత్రమే ఉంటుందని,అదేవిధంగా దేశ ఆర్థిక వ్యవస్థను నిర్మలా సీతారామన్ తీర్చిదిద్దుతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఆమెకున్న నాయకత్వ పటిమను గుర్తించే ప్రధాని మోదీ ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారన్నారు.గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు నిధులు కేటాయించే విషయంలో నిర్మలా సీతారామన్ చూపిన చొరవను ఇచ్చిన సహకారాన్ని మరువలేమన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ స్థాయిలో అభివృద్ధి-సంక్షేమం చేయగలుగు తోందంటే దానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.అలాగే మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయెన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తన పెద్ద మనస్సును చాటుకున్నారన్నారు.వ్యవసాయం,ఉద్యాన రంగాల్లో పరిశోధన,ఆధునిక సాంకేతికత,ఏఐ వినియోగంతోపాటు రైతులకు అవసరమైన మద్దతు వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో రిలయన్స్ సంస్థ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు.సీడ్ టు షిప్‌మెంట్,అగ్రిటెక్, లాజిస్టిక్స్,అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో మరింతగా భాగస్వామ్యం కావాలని సూచించారు. తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులను సమకూర్చిన అనంత్ అంబానీ సేవలను సీఎం ప్రస్తావించారు.అలాగే అనంత్ అంబానీ వంతారా వంటి వ్యవస్థను ఏర్పాటు చేసి జంతువులకు సైతం సేవలు అందిస్తున్న గొప్ప పర్యావరణ ప్రేమికుడు అనంత్ అంబానీ అని కొనియాడారు.అనంత్ అంబానీ తన తాత,తండ్రుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని వారి బాటలో నడుస్తున్నారని సీఎం చంద్రబాబు చెప్పారు.

### ప్రత్యేక ఆకర్షణగా అనంత్ అంబానీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆంధ్రప్రదేశ్‌తో తన అనుబంధాన్ని చాటుకుంటూ భావోద్వేగంగా ప్రసంగించారు.తనను ఆంధ్రా బిడ్డగా భావించాలని,రాష్ట్రానికి తాను ఏం చేయగలనో మార్గనిర్దేశం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.గ్లోబల్ హార్టికల్చర్ హబ్,ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యక్రమంలో ఆయన ప్రసంగం ఆకట్టుకుంది.అనంత్ అంబానీ ప్రసంగం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ ఆయనను అభినందించారు.అనంతరం సీఎం చంద్రబాబు అనంత్ అంబానీని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు.ఆ తర్వాత ప్రసంగించిన ముఖ్యమంత్రి అనంత్ అంబానీ చెప్పిన మాటలను స్పందించారు.అనంత్ అంబానీని ఆంధ్రప్రదేశ్ ముద్దుబిడ్డగా భావిస్తున్నామని సీఎం వేదికపై ప్రకటించారు.రాష్ట్ర అభివృద్ధిలో రిలయన్స్ సంస్థ మరింతగా భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.ఈ సమావేశం సందర్భంగా సభలో వక్తల ప్రసంగాలకు ముందు ప్రత్యేక వీడియో ప్రజెంటేషన్ ఇచ్చారు.రాయలసీమలో ఉద్యాన రంగం అభివృద్ధి,రైతుల ఆదాయ పెంపు,నీటి వనరుల వినియోగం,ఆధునిక సా గు విధానాలు,ప్రాసెసింగ్ ,మార్కెటింగ్,ఎగుమతుల అవకాశాలను ఈ వీడియోలో వివరించారు.ఈ కార్యక్రమం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్,సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్,బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మొక్కలను నాటారు.అలాగే ఉద్యాన రంగానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్,బీసీ జనార్దన్ రెడ్డి,రాంప్రసాద్ రెడ్డి,ఎమ్మెల్యేలు షాజహాన్ బాషా,పులివర్తి నాని,కిషోర్ కుమార్ రెడ్డి,మురళీ మోహన్, తంబళ్లపల్లి,పుంగనూరు ఇంఛార్జిలు జి.శంకర్ యాదవ్,వై.మధుసూదన్ నాయుడు,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పి ధీరజ్ కునుబిల్లి వివిధ శాఖల ఉన్నతాధికారులు,అన్నమయ్య జిల్లా ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# తైక్వాండో పోటీలలో మదనపల్లె విద్యార్థుల అద్భుత ప్రతిభ

## - 9 బంగారు పతకాలతోపాటు 18 పతకాలు కైవసం

## - అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**మదనపల్లె (ప్రజా సీమ) :**

తిరుపతి నగరంలో సెప్టెంబర్ 30వ తేదీ జరిగిన జిల్లా తైక్వాండో పోటీలలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లె,సాయిరాం స్ట్రీట్ సెకండ్ క్రాస్ పరిధిలో గల జెపి తైక్వాండో అకాడమీ విద్యార్థులు సత్తాచాటారు.ఈ సందర్భంగా శుక్రవారం కోచ్ పి.విఘ్నేష్ మాట్లాడుతూ మా జెపి తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు.ఇందులో ఆర్.హర్ష,ఎస్.మధుసాయి,ఎం.హిత్విక్,కే.కావ్య,కే .వన్షిక రెడ్డి,పి.మల్లీశ్వరి,సి.విశ్వ,ఎన్.సాత్విక్,వి.ఉదయ్ కిరణ్ అనే విద్యార్థులు బంగారు పతకాలు కైవసం చేసుకోగా,ఎస్.గీతిక,సి.మాన్య,సి.వరుణ్ కార్తీక్,కే.లాస్య,కే.కార్తీక రెడ్డి,సి.విశ్వసాయి తేజ,వి.మహిధర్,ఇమ్రాన్,హర్ష అనే విద్యార్థులు సిల్వర్,బ్రాంజ్ పతకాలు సాధించారన్నారు.మొత్తం 18 పతకాలు కైవసం చేసుకోవడం తమ అకాడమీకే కాకుండా జిల్లాకే గర్వకారణమన్నారు.ఈ విద్యార్థులు అక్టోబర్ 12,13 తేదీలలో అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని,ఇదే స్ఫూర్తితో రాణించి రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుత విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.గత 16 సంవత్సరాలుగా జెపి తైక్వాండో అకాడమీ ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందిస్తున్నామన్నారు.ఆత్మరక్షణ విద్యలో ఒక్కటైన తైక్వాండోపై ఆసక్తి కలిగిన విద్యార్థులు 9959873159 అనే మొబైల్ నెంబరుని సంప్రదించాలని



కోరారు.తమకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదం డ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు శివకుమార్, గంగరాజు,విద్యార్థుల తల్లిదండ్రులు ఇర్రి నాగప్రసాద్ నాయుడు,శివశంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడు కలలుగన్న గ్రామస్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## - కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మదనపల్లె జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు గల గాంధీజీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయులు చెర నుండి భారతావనికి విముక్తి కల్పించడానికి సత్యం,అహింస మార్గాలను ఎన్నుకుని దేశ ప్రజలను జాగృతం చేసిన మహనీయుడని కొనియాడారు.ఆంగ్లేయులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను నడిపి జైలు జీవితాన్ని అనుభవించారన్నారు.అయినప్పటికీ మొక్కవోని విశ్వాసంతో ముందుకు సాగి దేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలకపాత్ర పోషించారన్నారు.అదేవిధంగా భారత జాతీయ కాంగ్రెస్ నిర్మాణం,బలోపేతంలో గాంధీ పాత్ర అద్వితీయమని కొనియాడారు.మహాత్ముడి ఆశయసాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నంశెట్టి సురేంద్ర బాబు,మంగూ నాయక్,ఎం.రెడ్డెప్ప,పవన్,సయ్యద్,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## - కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

## - వందల ఎకరాల్లో దెబ్బతిన్న అరటి పంటలు పరిశీలన





**వేంపల్లె ప్రజాసీమ:**

ఈదురు గాలులు, వడగండ్ల వానకి నెలమట్టమైన అరటితో పాటు ఆయా పంటలు సాగు చేసిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని బక్కనగారిపల్లి, వెలమవారిపల్లి, కుప్పాలపల్లి, తాళ్లపల్లి గ్రామాల్లోని అరటి పంటలను ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి భరోసానిచ్చారు. ఎకరాకు సుమారు రూ. 1.50 లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు అరటికి పెట్టుబడి పెట్టామని, అకాల ఈదురు గాలులు, వడగండ్ల వానకి తమ



పంట పూర్తిగా నెలమట్టమై భారీ నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో వారంలో పంట విక్రయించే సమయంలో బుధవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, వడగండ్ల వానకి సూమారు వందల ఎకరాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లిందని, దీంతో తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు కనీసం రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. అలాగే పంటబీమా, ఇన్పుట్ సబ్సిడీని ఆలస్యం చేయకుండా పంట నష్టపోయిన రైతులకు అందించి ఆదుకోవాలని కోరారు. ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు వైసిపి నాయకులు రవికుమార్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపిక

## - హెచ్ఎం శ్రీనివాస రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థి వల్లెపు గణేష్ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటిలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. గతనెల 28న నల్లపురెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో.. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటిల్లో రాష్ట్రస్థాయికి ఆ విద్యార్థి ఎంపిక కావడం హర్షణీయమని హెచ్ఎంతో పాటు విద్యార్థి తండ్రి మాజీ స్కూల్ కమిటీ ఛైర్మన్ వల్లెపు బుజ్జి, ఫిజికల్ డైరెక్టర్లు నిశాల్, ప్రమీలకుమారి లు అన్నారు. 150 మంది విద్యార్థుల్లో తమ పాఠశాల విద్యార్థి మంచి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం తెలిపారు. ఈనెల 29,30,31 తేదిల్లో గుంటూరు జిల్లాలోని తెనాలి, ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాన్ని సొంతం చేసుకోవాలని, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి

## - హాజరైన ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లా బకాష్

## - జ్ఞానేశ్ కుమార్ వైఖరిపై ఇండియా కూటమి పార్టీలు నిరసన

## - రాజీనామా చేయాలని కాంగ్రెస్,వామపక్షాల డిమాండ్







**మదనపల్లె (ప్రజా సీమ) :**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ అడుగుజాడల్లో నడు స్తామని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ ఇందిరమ్మ సర్కిల్ వద్ద జాతిపిత ఫ్లెక్సీకి గజమాల వేసి పూలవర్షం కురిపిస్తూ ఘనమైన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లా బకస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వైఖరిని ఖండిస్తూ ఇండియా కూటమిలోనే వివిధ రాజకీయ పార్టీలతో పాటు కాంగ్రెస్,వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అల్లా బకాష్,రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ ఇప్పటి వరకు 13.54 కోట్ల ఓట్లను తొలగించ డం ఆయన నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరి స్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడైతే బిజెపికి ఓట్లు అనుకూలంగా పడవో ఆ వర్గాలకు ఓటు హక్కు లేకుండా జాబితా నుంచి తొలగించడం జరుగుతొందన్నారు.కేంద్ర ప్రభుత్వ పెద్దలతో పాటు వారి కనుసన్నల్లో పనిచేస్తున్న జ్ఞానేష్ కుమార్ గద్దె దిగాలని లేకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.సీపీఐ నాయకులు కృష్ణప్ప,సిపియం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.అయితే సర్ పేరులో ఓట్ల చోరీకి పాల్పడుతున్న భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు వజ్రాయుధమైన ఓటు హక్కును నిరాకరించడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ ప్రతినిధి ఎస్ఎండి గౌస్,ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ అలీ ఖాన్,సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి కే.మురళి,అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అలీ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుల్షన్,మదనపల్లి పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్,మదనపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అలీ,తంబళ్లపల్లి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు హైదర్ వలీ,జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ముబారక్ ఖాన్,నిమ్మనపల్లి మండల నాగరాజ,బీసీ సెల్ మాజీ అధ్యక్షులు ఆర్.నాగరాజు,గంగులప్ప, అన్నమయ్య జిల్లా ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు రవీంద్ర అన్నమయ్య జిల్లా మాజీ మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి,బి.కొత్తకోట మండల మైనార్టీ నాయకులు ఇలాహి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఊబేదుల్లా,ఇర్ఫాన్,రాయచోటి సీనియర్ నాయకులు బషీర్,పెద్దఎత్తున యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసి రిజర్వేషన్లపై రాద్ధాంతం తగదు

## - బిజెపి నేత గాలి హరిప్రసాద్

## - బీసిలకు న్యాయం చేకూర్చడమే కూటమి ధ్యేయం

**వేంపల్లె ప్రజాసీమ:**

బీసి రిజర్వేషన్ల విషయంపై ప్రతిపక్షాల విమర్శలు, రాద్ధాంతం తగదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాల ఆరోపణలు, విమర్శలు రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా వాస్తవాలకు ఆధారంగా ఉండాలన్నారు. విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యం.. సామాజిక న్యాయంలో కీలక భాగమన్నారు. బీసిల జనాభా రాష్ట్ర మొత్తంగా సుమారు 50.42 శాతం ఉందని, హైకోర్టుకు సమర్పించిన సమకాలీన కుటుంబ సర్వే వివరాలను కూటమి ప్రభుత్వం ఉటంకించిదన్నారు. స్థానిక సంస్థల్లో బీసిలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే అవసరాన్ని ప్రభుత్వం వివరించిందన్నారు. హైకోర్టు తీర్పును రాజకీయ ఆయుధంగా మార్చకుండా బీసిలకు శాస్వతమైన, న్యాయపరంగా నిలబడే రిజర్వేషన్ వ్యవస్థ తీసుకు వచ్చేందుకు నిర్మాణాత్మక కార్యచరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం ఓటు బ్యాంక్ కాకుండా నిర్ణయాధికారంలో బీసిలకు భాగస్వామ్యం చేయాలన్నారు. బీసిల హక్కుల విషయంపై రాజకీయ స్వలాభం కాకుండా సామాజిక న్యాయం చేకూర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. బీసిల ప్రాతినిధ్యం తగ్గకుండా, హక్కులు బలహీన పడకుండా చట్టబద్ధమైన న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది అన్నారు.



# మహాత్ముల జీవితాలు ఆదర్శనీయం

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి
## - గాంధీ, శాస్త్రీ, కామరాజ్ చిత్రపటాలకీ నివాళులు

**వేంపల్లె ప్రజాసీమ:**

స్వాతంత్ర్య ఉద్యమంలో, ఉద్యమనంతరం దేశానికి అందించిన సేవల్లో మహాత్ముల జీవితగాధలై ప్రతి ఒక్కరికీ ఆదర్శణీయం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, కామరాజ్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వీరి చిత్రపటాలకీ నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ ఇతిహాసంలోనే విలక్షణమైన విశిష్టమైన నాయకుడు మహాత్ముడు.. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. గాంధీ బోధనలే ప్రపంచానికి శ్రీరామరక్ష అని ఉద్ఘోవించారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి నిరాండబరతకు, నీతికి నిజాయితీకి, నిర్భితికి నిలువెత్తు నిదర్శనమన్నారు. భారత్–పాక్ యుద్ధంలో దేశాన్ని విజయ పథాన నడిపిన విజయ సారథి శాస్త్రీ అని అన్నారు. భారత రాజకీయాల్లో కింగ్ మేకర్ గా పేరొందిన భారతరత్న కామరాజ్ నాడార్ తొమ్మిదేళ్ల పాటు తమిళనాడు ముఖ్యమంత్రిగా సేవలందించారని, ఆయన అందించిన సేవలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, నాయకులు సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లి మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ నవాజ్ బాషా జన్మదిన వేడుకలు శుక్రవారం సీటీఎం రోడ్డులోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలు వైఎస్సార్సీపీ నాయకులు,ఆయన అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు.ఈ నేపథ్యంలో మదనపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నక్కింటి రవీంద్ర,కార్యదర్శి మోడెం శ్రీనివాసరావు,పాత్రికేయులు బి.శ్రీనివాసులు రెడ్డి,అశోక్ కుమార్,కె.ఈశ్వర్ రెడ్డి,డీఎస్ లక్ష్మీపతి,వాయిస్ ఆఫ్ విజయ్,హరిప్రసాద్,మణికుమార్,వెంకీలు మాజీ ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.2019 నుండి 2024 వరకు వైకాపా ఎమ్మెల్యేగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మదనపల్లి నియోజకవర్గం ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని ప్రశంసించారు.ప్రజా సంక్షేమం,నియోజకవర్గం అభివృద్ధితోపాటు పాత్రికేయుల శ్రేయస్సుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు.నిస్వార్ధ ప్రజాసేవకు సరైన నిర్వచనం తెలిపిన నవాజ్ బాషా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నవాజ్ బాషా మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మదనపల్లె ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని,భవిష్యత్తులో సహాయ,సహకారాలు అందించాలని కోరారు.



# అరటి, చీని, నిమ్మ రైతులను ఆదుకోవాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

అకాల వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు నెలమట్టమైన అరటి, చీని, నిమ్మ పంటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా సమితి అధ్యక్షుడు ఎండి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ పులివెందుల ప్రాంతీయ సమితి సభ్యులతో కలిసి మండలంలోని వెలమవారిపల్లి, తాళ్లపల్లి, కుప్పాలపల్లి, బక్కనగారిపల్లి, నందిపల్లి గ్రామాల్లోని నెలమట్టమైన పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అరటి పంటను వేల ఎకరాల్లో సాగు చేశారని, పంట చేతికి వచ్చే సమయంలో అకాల వడగండ్ల వర్షానికి పూర్తిగా నెలమట్టమైందని, ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రైవేట్ సంస్థలు రైతుల వద్ద నుంచి పంటల బీమా ప్రీమియం కట్టించుకుని ఈ క్రాప్ నమోదులో తీవ్ర జాప్యం వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆ విధంగా అనేక మంది రైతులు నష్టపోవాల్సి వస్తోందన్నారు. పంట రుణాలు తీసుకున్న ఆధారంగా పంటల బీమా మొత్తాన్ని రైతులకు అందించాలని కోరారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా చెప్పడమే తప్ప, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో మాత్రం అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రైతుల వద్ద నుంచి అరటి టన్నుకు రూ.22 వేలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రతి రైతు సేవా కేంద్రాల్లో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని, తొంభైశాతం మేర నాణ్యమైన విత్తనాలు, మల్చింగ్ పేపర్, మంచి నారులు అందించి హార్టీకల్చర్ రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, సభ్యులు చిన్నపరెడ్డి, మహానందరెడ్డి, బ్రహ్మం, చాంద్ బాషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగలా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

## - డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణకు ఘనసన్మానం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే కలెక్టరు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 14 మందికి ఘనంగా సన్మానించారు.సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .గౌరవాధ్యక్షులు డాక్టర్ మునిరత్న మయ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు,శకుంతలమ్మ,మహిళా ప్రతినిధి సరస్వతమ్మ,కరస్పాండెంట్ జగన్మోహన్,ధనలక్ష్మి,వి.ఎంనాగరాజ,కువారస్వామి,శ్రీనివాసులు,తిమ్మయ్య,కవి రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి,ఆర్గనైజర్ నారా వెంకటరమణ నాయుడు తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,అసిస్టెంట్ డైరెక్టర్ల దృష్టికి సీనియర్ సిటిజన్స్ తరపున తీసుకెళ్లినట్లు తెలిపారు.సీనియర్ సిటిజన్లు అందరికీ కరోనా వైరస్ భారతదేశంలో ప్రబలినప్పుడు సీనియర్ సిటిజన్లకు రైల్వే రాయితీలో పురుషులకు 40 శాతం,స్త్రీలకు 50 శాతం ఇస్తున్నటువంటి రాయితీని తాత్కాలికంగా రద్దు చేశారని,తరువాత వాటిని పునరుద్ధ రించలేదన్నారు.కావున ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రధానమంత్రి,రైల్వే మంత్రికి సీనియర్ సిటిజన్లకు ఇచ్చినటువంటి రైల్వే చార్జీలు రాయితీని పునరుద్ధరించమని కోరారు.రాష్ట్రస్థాయి,జాతీయస్థాయిలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు.మరీ ముఖ్యంగా కలెక్టర్ చొరవ తీసుకొని ప్రధానమంత్రి,రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంపీలకు పార్లమెంటులో మన రాష్ట్రం తరపున రైల్వే రాయితీ గురించి ప్రత్యేక మంత్రిత్వ శాఖ గురించి వారి గళము వినిపించేలా సూచనలు చేయాలని కోరారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లిలో సీనియర్ సిటిజన్స్ చాలా ఉత్సాహంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్లకు ఘనసన్మానం చేసినందుకు సీనియర్స్ విజయ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మునిగోపాలకృష్ణ కలెక్టర్,అసిస్టెంట్ డైరెక్టర్లకు ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో సహకరించినటువంటి జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టరు సుబ్బారెడ్డికి,సిబ్బంది,విద్యార్థులకు,వెలుగు వయోవృద్ధుల సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి,సతీమణి కన్వీనర్ భాగ్యలక్ష్మికి డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కడప డీఎస్పీగా పి. రామకృష్ణుడు నియామకం

**కడప, అక్టోబర్ 2( ప్రజాసీమ):**



కడప డీఎస్పీగా పి. రామకృష్ణుడిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 1995 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణుడు ఉమ్మడి కడప జిల్లాలో ఎస్సైగా, సీఐగా పలు ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. కడప తాలూకా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో 2008లో సీఐగా పదోన్నతి పొందారు. అనంతరం ఉమ్మడి జిల్లాతో పాటు రాయలసీమలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. డీఎస్పీగా పదోన్నతి పొందిన అనంతరం నెల్లూరు ఏసీబీ డీఎస్పీగా పనిచేస్తున్నారు. తాజాగా ఆయనను బదిలీపై కడప డీఎస్పీగా నియమించారు. త్వరలో ఆయన కడప డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

## - అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్

**వేంపల్లె ప్రజాసీమ:**

ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షులు బైరిశెట్టి నాగలక్ష్మీ లు కోరారు. శుక్రవారం మహాత్మాగాంధీ 157వ జయంతి సందర్భంగా స్థానిక దివ్యరామంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి ఆచరించి ప్రపంచానికి గాంధీజీ ఆదర్శంగా నిలిచారన్నారు. శాంతియుతంగా ఆంగ్లేయులతో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. అలాగే కవి డాన్స్, మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో గాంధారి విద్యలో వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటిలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు దాతల సహకారంతో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కవి వరప్రసాద్, అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# హెల్మెట్ ధారణ పై అవగాహన డ్రైవ్

**పిఠాపురం : (ప్రజా సీమ )**

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కాకినాడ అడ్మిన్ ఏఎస్పీ మహంతి కిషోర్ కుమార్ సూచనలతో, పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.వి. సత్యనారాయణ పర్యవేక్షణలో స్థానిక ఉప్పాడ సెంటర్ వద్ద హెల్మెట్ అవగాహన డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ అదనపు ఎస్ఐ లోకేష్ మరియు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువతకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, "హెల్మెట్ ధారణ -- ప్రాణాలకు రక్షణ" అనే సందేశాన్ని వివరించారు. హెల్మెట్లు కొనుగోలు చేసి తప్పనిసరిగా ధరించి ప్రయాణించాలని సూచించారు.పిఠాపురం పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసులు చేపడుతున్న ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలని సీఐ జి.వి.వి. సత్యనారాయణ కోరారు.




# ట్రిపుల్ ఐటీలో గాంధీ, శాస్త్రీ జయంతి వేడుకలు

## - డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్

**వేంపల్లె ప్రజాసీమ:**

ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీలో మహాత్మాగాంధీ, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్, వీరి చిత్రపటాలకీ నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ ప్రతిపాదించిన సత్యం, అహింస, స్వీయ నియంత్రణ, నైతిక విలువలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఆయన ఆశయాలను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ఆచరించాలని సూచించారు. అలాగే ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డా.రత్నకుమారి లాల్ బహదూర్ శాస్త్రి జీవితం, దేశానికి అందించిన సేవలపై కొనియాడారు. నిరాడంబరత, క్రమశిక్షణ, పట్టుదల, దేశ సేవకు శాస్త్రీ ప్రతికగా నిలిచారన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, అధికారులు కొనప్ప, రమేష్ కైలాస్, రవికుమార్, కోటేశ్వరి, తిరుపతి రెడ్డి, గోవర్ధన్, సుబ్బరాయుడు, రమణారెడ్డి, దీపిక, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గిద్దలూరు మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి స్వచ్ఛత అవార్డు

**: (ప్రజా సీమ )**

గిద్దలూరు మున్సిపాలిటీ ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి "స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ మున్సిపాలిటీ" అవార్డుకు ఎంపికైంది. శుక్రవారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ రమణబాబు అవార్డును అందుకున్నారు.పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంలో చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. అవార్డు లభించడంపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



ప్రజాసీమ

# మహాత్మా గాంధీ,శాస్త్రి ఆశయ సాధనకు కృషిచేయాలి

## - సత్యం,అహింస,దేశభక్తి వారి జీవితాలకు ప్రతీకలు

## - వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ ప్రశంసలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహ్మద్ పిలుపునిచ్చారు.గాంధీ,శాస్త్రి జయంతి సందర్భంగా శుక్రవారం మదనపల్లెలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ సత్యం,అహింసతో గాంధీజీ స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజా ఉద్యమంగా మలిచారన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి నిరాడంబరత,నిజాయితీ, చిత్తశుద్ధి,దేశభక్తికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.ప్రజాసేవలో ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి ఆదర్శమన్నారు.గాంధీ,శాస్త్రి విలువలను ఆచరించడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు.

### గ్రామ స్వరాజ్యానికి మాజీ సీఎం వైఎస్ జగన్ బాటలు

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం,వికేంద్రీకృత పరిపాలన దిశగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నిసార్ అహ్మద్ అన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు,సంక్షేమ పథకాలను ప్రజల గడపకు చేరువ చేశామని తెలిపారు.అయితే కూటమి ప్రభుత్వం సచివాలయాల పేర్లు మార్చడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పేర్ల మార్పు కంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించడం,గ్రామ స్వరాజ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ మునిసిపల్ చైర్మన్ వి.మనుజా రెడ్డి,మాజీ వైస్ ఛైర్మన్ జింకా చలపతి,మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి రాఘవ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ప్రసాద్ బాబు,ఈశ్వర్ నాయక్,శ్రీనివాసులు,నర్రి బాబాయి,రేణుక,శారద రెడ్డి,పూజారి చరణ్,నాయకులు శీలం రమేశ్,దండు రామాంజులు, యూనస్ ,మాధవ రెడ్డి,సోషల్ మీడియా కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి,సాంబశివా రెడ్డి,గ్రానైట్ మహేశ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,ఎన్.నవాజ్ అలీ ఖాన్,కొత్తపల్లి నాగార్జున నాయుడు,బయ్యారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్ బాబు,షానవాజ్,బొమ్మిశెట్టి మధు,టీచర్లు విష్ణువర్ధన్ రెడ్డి,జి.వి ప్రసాద్,భాస్కర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, షేక్ జబి,నూర్ మొహియుద్దీన్ ఖాన్,క్వాలిటీ నట్స్ తాజ్ బాషా,ముజీబ్,చెన్న కృష్ణ,ఈశ్వర్ రెడ్డి,రియాజ్, మాలేపాడు చలపతి,సత్తార్ ,ఫక్రుద్దీన్,నాగమణి,శారదా రెడ్డి,మంజుల, వినుతా బాయి,షెహనాజ్,షేక్ షమ,అబ్దుల్లా,సాధిక్ తదిత రులు పాల్గొన్నారు.

# క్రిష్ణంపల్లి పాఠశాలకు జిల్లాస్థాయి స్వచ్ఛత అవార్డు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం క్రిష్ణంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్వచ్ఛత అవార్డు రావడం చాలా సంతోషదాయకమని మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజు మరియు తిరుమల రావు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మొత్తం ఐదు పాఠశాలలు ఈ అవార్డుకు ఎంపిక కాగా, అందులో క్రిష్ణంపల్లి పాఠశాల ఎన్నిక కావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మిగిలిన పాఠశాలలన్నీ కూడా ముస్తాబు కావాలని వారు పేర్కొన్నారు.అదే విధంగా పాఠశాల పూర్వపుప్రధానోపాధ్యాయులు సివి రమణమూర్తి మరియుప్రస్తుతప్రధానోపాధ్యాయులు దేవేంద్ర మాట్లాడుతూ, పాఠశాలను అందమైన ఉద్యానవనంలా తీర్చిదిద్దడం కోసం సహకరించిన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. వారి సహకారం లేకుంటే ఈ విధంగా పాఠశాలను తీర్చిదిద్దే అవకాశం ఉండేది కాదని అన్నారు.అదేవిధంగా సహకరించిన పాఠశాల చైర్మన్, యూత్ మెంబర్స్, దాతలు, పాఠశాల కమిటీ మెంబర్లు కృష్ణంపల్లి గ్రామ ప్రజలుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం

## ఏఐటీయూసీ, అంగన్వాడీ యూనియన్ నాయకుల డిమాండ్

**రైల్వే కోడూరు ప్రజాసీమ న్యూస్:**

అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో ఏఐటీయూసీ నాయకులు, అనుబంధ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషం.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్ జయచంద్ర, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరోజనమ్మ మాట్లాడుతూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో 42 రోజులపాటు అంగన్వాడీ కార్మికులు సమ్మె చేసిన సందర్భంగా కూటమి నేతలు అంగన్వాడీ శిబిరాల వద్దకు వచ్చి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన జీతం కల్పిస్తామని, గౌరవప్రదమైన హోదా ఇప్పిస్తామని అనేక హామీలు ఇచ్చారని, ఆ హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు మెరుగైన వేతనాలు, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని, పని భారాన్ని తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దీర్ఘకాలంగా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.“సత్యం, అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన మహనీయుడు గాంధీజీ. ఆయన చూపిన మార్గం నేటి కార్మికవర్గ పోరాటాలకు స్ఫూర్తిదాయకం. గాంధీజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి” అని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో అంగన్వాడీలకు ఇచ్చిన హామీల అమలు కోసం, మెరుగైన జీతం కోసం, ఉద్యోగ భద్రత కోసం పోరాటాలకు సిద్ధపడాలని, అందుకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని వారు పునరుద్ఘాటించారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం ద్వారా అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, సమస్యలు పరిష్కరించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలను కొనసాగిస్తామని అంగన్వాడీ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నియోజకవర్గ నాయకులు నిర్మల జయలక్ష్మి, ఏపీఎంసీ ఎంప్లాయ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. మురళి, ఏపీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ కార్యదర్శి ఎం. దినేష్, ఆశ వర్కర్ యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి పి. రత్నమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మల్లికార్జున, పాండురంగయ్య, హెల్పర్లు నాగమణి, జయమ్మ, సోనా తదితరులు పాల్గొన్నారు.డి. జయచంద్ర,ప్రధాన కార్యదర్శి,రైల్వే కోడూరు నియోజకవర్గ సమితి



# అప్పయ్యారాజుపేటలో గాంధీ జయంతి వేడుకలు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా అప్పయ్యారాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో. మాజీ సర్పంచ్ సయ్యద్ ముస్తాక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సభ ఏర్పాటు చేసి, గ్రామస్థులకు మహాత్మా గాంధీ గారి గొప్పతనాన్ని, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను వివరించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, గాంధీజీ సూచనలను పాటించాలని కోరారు. అనంతరం మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గార్లను సేవాదృతధాని వివరించారు. ఈ సందర్భంగా సయ్యద్ ముస్తాక్ గారు గ్రామ స్వరాజ్యం, సేవా భావం, గాంధీ యొక్క అడుగుజాడల్లో సాగుతున్న కార్యక్రమాలు మరియు స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీదేవి, సర్వేయర్ ప్రశాంత్ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ, శాస్త్రీల జయంతి వేడుకలు

## - ఆప్ ఆధ్వర్యంలో చిత్రపటాలకీ నివాళులు

**వేంపల్లె ప్రజాసీమ:**

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా అన్నారు. శుక్రవారం ఆప్ ఆధ్వర్యంలో వీరి చిత్రపటాలకీ నివాళులు అర్పించారు. రహంతుల్లా మాట్లాడుతూ రెండు నూలు పోగు దుస్తులతో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని, దేశం పట్ల నీతి నిజాయితీకి లాల్ బహదూర్ శాస్త్రి నిలువెత్తు నిదర్శనమన్నారు. అటువంటి మహనీయుల సేవలను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఎందరో మహానుభావుల త్యాగల ఫలమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, కానీ ప్రస్తుతం బ్రిటీష్ కంటే దుర్మార్గమైన పాలన కొనసాగుతుందని, దేశ సంపదను, దేశ వ్యవస్థలను చిన్నాభిన్నం చేసేలా ప్రస్తుత పాలన ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రస్తుత పాలకులను గద్దెదింపేందుకు సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరుబాషా, ఖదీర్, అనిల్, అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు.



# మంచితనానికి మారుపేరు మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా

## - వైసిపి నేతలు వాజీద్,అక్బర్ ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఎమ్మెల్యేగా అవినీతి రహిత పాలనందించి మచ్చలేని నాయకుడిగా మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వైకాపా నేతలు పూలమండి వాజీద్,ఈశ్వరమ్మ కాలనీ మాజీ ఉప సర్పంచ్ అక్బర్ ప్రశంసించారు.శుక్రవారం మాజీ ఎమ్మెల్యేని పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో మదనపల్లి ఎమ్మెల్యేగా ఆయన ప్రజారంజకమైన పాలన అందించారన్నారు.వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో పారదర్శకంగా అమలు చేసి అర్హులందరికీ లబ్ధి చేకూర్చారని కొనియాడారు.ప్రజల సంక్షేమం,కార్యకర్తల శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే నాయకుడిగా ఆయన చెరగని ముద్ర వేశారన్నారు.నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందించిన నవాజ్ బాషా భగవంతుడు ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రియాజ్,మసూద్,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

## - డిడిఓ వెంకట సుబ్బయ్య

**వేంపల్లె ప్రజాసీమ:**

వికసిత్ భారత్ జీరామ్ జీ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకొని గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పులివెందుల ప్రాంతీయ అభివృద్ధి అధికారి వెంకటసుబ్బయ్య వెల్లడించారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వికసిత్ భారత్ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో చేపట్టే ఉపాధి పనుల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఆ పథకం ద్వారా లభించే ఉపాధి అవకాశాలను అర్హులైన కూలీలు వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా అలిరెడ్డిపల్లి, కుమ్మారాంపల్లి సచివాలయాల్లో గ్రామ సభను ఏర్పాటు చేసి ఉపాధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రమణయ్య, ఇఓ కవిత, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ పార్వతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# హిందూ--ముస్లింల మధ్య సోదరభావాన్ని కాపాడాలి

పెనగలూరు (ప్రజాసీమ )

హిందూ--ముస్లింలు పరస్పర సోదరభావంతో, మత సామరస్యంతో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రాంతంలో మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా కొందరు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని షేక్ షామీర్ భాష అన్నారు. ఓబిలి గ్రామానికి చెందిన నవాబ్ కరిముల్లా (డిష్ కర్మల) పేరుతో జరుగుతున్న ప్రచారంపై ఆయన తీవ్రంగా స్పందించారు.ఓబిలి మసీదు రిజిస్ట్రేషన్ జరిగిందనే అంశాన్ని ప్రస్తావిస్తూ.. పక్క గ్రామాల్లోని ముస్లింలను కూడా మసీదుల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ముస్లింలంతా ఒక్కటిగా ఉండాలని, హిందువులు దాడులకు దిగే పరిస్థితి వస్తుందని, రిజిస్ట్రేషన్ ఉంటే ఎంతమంది హిందువులకైనా సమాధానం చెప్పవచ్చని చెప్పడం ద్వారా ప్రజల్లో అనవసరమైన భయాందోళనలు, అనుమానాలు కలిగించే ప్రయత్నం జరుగుతోందని షామీర్ భాష ఆరోపించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్థానికంగా ఉన్న హిందూ--ముస్లిం సోదరభావాన్ని దెబ్బతీయడం సరికాదన్నారు. ఏ మతానికి చెందిన వారైనా తమ ఆరాధనా స్థలాలు, ఆస్తులు, హక్కులకు సంబంధించిన విషయాలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఉత్తర్వులు ఉంటే చూపించాలిమసీదులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, తహసీల్దార్ లేదా ఇతర ప్రభుత్వ అధికారులు ఏదైనా ప్రత్యేక జీవో, ఉత్తర్వులు జారీ చేసి ఉంటే ప్రజల ముందుంచాలని షామీర్ భాష కోరారు. అలాంటి ఉత్తర్వులు తనకు తెలియకుండా జారీ అయి ఉంటే వాటిని ఆధారాలతో నిరూపించాలని అన్నారు. సంబంధిత జీవో లేదా ప్రభుత్వ ఉత్తర్వు ఉన్నట్లు నిరూపిస్తే మొదటిగా తానే సంతకం చేస్తానని స్పష్టం చేశారు.వక్ఫ్ ఆస్తుల నమోదుకు సంబంధించి చట్టపరమైన నిబంధనలు ఉన్న విషయం అధికారిక వక్ఫ్ చట్ట పత్రాల్లో ఉంది. అయితే ప్రతి మసీదు రిజిస్ట్రేషన్ విషయంలో స్థానికంగా ఏ ప్రక్రియ వర్తిస్తుంది, ఏ అధికార సంస్థ పరిధిలో ఉంటుంది అన్నది సంబంధిత రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వుల ఆధారంగానే నిర్ధారించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను అడ్డుకోవాలిఓబిలి, పరిసర గ్రామాల్లో హిందూ--ముస్లింలు ఎన్నో సంవత్సరాలుగా ఒకే కుటుంబ సభ్యుల



మాదిరిగా కలిసిమెలిసి జీవిస్తున్నారని షామీర్ భాష గుర్తుచేశారు. పండుగలు, సామాజిక కార్యక్రమాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఇలాంటి ప్రశాంత వాతావరణంలో మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే వ్యాఖ్యలు చేయడం వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. రాజకీయాలు, వ్యక్తిగత విభేదాలు లేదా ఇతర కారణాలతో మతాల మధ్య అనుమానాలు పెంచే ప్రయత్నాలు జరగకూడదని అన్నారు. మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే వ్యక్తులను అన్ని వర్గాల ప్రజలు దూరంగా ఉంచాలని, ఇటువంటి వ్యాఖ్యలపై అధికారులు వాస్తవాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజల మధ్య శాంతి, సామరస్యాన్ని కాపాడటమే ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని షామీర్ భాష పేర్కొన్నారు.హిందూ--ముస్లింలు ఒకరినొకరు గౌరవించుకుంటూ, గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

# త్రిపుల్ ఐటీలో రోబోట్రానిక్స్ ప్రారంభం

## - కోడ్ ది బ్రెయిన్, కంట్రోల్ ది మోషన్ పై అవగాహన

వేంపల్లె ప్రజాసీమ:

ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ ఇసిఇ విభాగ ఆధ్వర్యంలో రోబోట్రానిక్స్ వర్క్ షాప్, హ్యాకథాన్ ని ప్రారంభించారు. శుక్రవారం డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంబెడెడ్ సిస్టం, సెన్సార్స్, మైక్రోకంట్రోలర్, మోటార్ కంట్రోల్, రోబోటిక్ సిస్టం రూపకల్పనపై ప్రాయోగిత అవగాహన కల్పించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రోబోటిక్స్ ప్రాజెక్ట్స్ రూపొందించి, ప్రాక్టికల్ గా అమలు చేసే విధంగా శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో టెక్నికల్ స్కిల్స్, హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరైన్స్, ప్రాజెక్ట్ డెవలప్మెంట్ స్కిల్స్ ని అభివృద్ధి చేయడంతో పాటు తరగతి గదిలో నేర్చుకున్న సాంకేతిక అంశాలను వాస్తవ ప్రాజెక్టుల్లో అణ్వాయించే సామర్థ్యాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. పరిపాలన అధికారి రత్నకుమారి, అధికారులు దీపికా, అరుణ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల మమతల కోవెల వెలుగు సంస్థ

## - అట్టహాసంగా వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

## - హాజరైన సీనియర్ సివిల్ జడ్జి ఎం.ఎస్.కరీముల్లా







మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని అమ్మచెరువుమిట్ట వద్ద గల వెలుగు వృద్ధాశ్రమంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా,ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సభకు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్‌రెడ్డి,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మిలు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.ఎస్.కరీముల్లా మాట్లాడుతూ సమాజంలో వయోవృద్ధుల పాత్ర అమూల్యమైందని కొనియాడారు.వృద్ధుల సంక్షేమం,రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక చట్టాలు,వారికి రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన హక్కులపై సవివరంగా అవగాహన కల్పించారు.అనంతరం ఆశ్రమంలోని వృద్ధులను స్వయంగా కలిసి వారి ఆరోగ్యం,సదుపాయాలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం
ఏపీ స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మునిగోపాల్ మాట్లాడుతూ ఆదరణ కోల్పోయిన వృద్ధులకు అండగా నిలుస్తూ వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్‌రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ప్రశంసించారు.అలాగే మరొక ముఖ్య అతిథి,హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ డైరెక్టర్ ఎం.మనోహర్ రెడ్డి వయోవృద్ధులకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వెలుగు సోషల్ వర్కర్ ఎం.గీత మాట్లాడుతూ వ్యవస్థాపకురాలు పద్మజ గొప్ప ఆశయంతో రూపుదిద్దుకున్న ఈ ఆశ్రమాన్ని ప్రస్తుత నిర్వాహకులు దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమ ముగింపులో ముఖ్య అతిథులను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ ఎం.గీత,వార్డెన్ స్వీటీ,ఆశ్రమ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబుకి సాదర స్వాగతం పలికిన తులసి రామకృష్ణ

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లిలో రూ.లక్ష కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్లోబల్ హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు సాదర స్వాగతం పలికారు.ముందుగా వీరిని ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా తులసి రామకృష్ణ మాట్లాడుతూ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో రాయలసీమలో వ్యవసాయ సిరులు కురుస్తాయన్నారు.ఈ ప్రాజెక్టు మదనపల్లి నియోజకవర్గం ప్రజలకు గర్వకారణమన్నారు.హేమాహేమీలైన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబు,వ్యాపార దిగ్గజం అనంత్ అంబానీలు ఒకే వేదికపై చేరడం అపూర్వఘట్టమని వారు అభివర్ణించారు.వివిధ జిల్లాల నుండి కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తరలి రావడంతో ప్రజా వేదిక సభ దిగ్విజయంగా ముగిసిందని వారు హర్షం వ్యక్తం చేశారు.



# చిత్రాడలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు: అభివృద్ధి బాటలో గ్రామం

పిఠాపురం :(ప్రజా సీమ )

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి కూటమి ప్రభుత్వ నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్/అధికారుల ఆధ్వర్యంలో 'గ్రామసభ' నిర్వహించారు. ఈ సభలో గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై విస్తృతంగా చర్చించారు.

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి:**

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ప్రత్యేక చొరవతో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. గత రెండు సంవత్సరాలుగా చిత్రాడ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు, గ్రామస్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పవన్ కళ్యాణ్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని నాయకులు కొనియాడారు.ఈ గ్రామసభ మరియు నివాళుల కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, పిఠాపురం మండలం వైస్ ఇంచార్జ్ నిమ్మన దుర్గ బాబు, జనసేన గ్రామ కమిటీ ఇంచార్జ్ నంద్యాల జాన్, వైస్ ఇంచార్జ్ దేశిరెడ్డి సతీష్ పాల్గొన్నారు.
అలాగే గ్రామ కమిటీ సభ్యులు నాయుడు మణికంఠ, కుక్కల శ్రీనివాస్, ప్రగాఢ సాయి, కోటేల రాంప్రసాద్, కోలా శ్రీను, పాలూరి మనీ, కోన లక్ష్మణ్, ఆకుల భవాని, బసవ దొంగబాబు, ఆకుల దుర్గ, గ్రామ సచివాలయం సెక్రటరీ శ్రీనివాస్, గ్రామీణ విబి -రామ్ జి పథకం ఏపీ ఓ నాయుడు, ఏపీఎం ప్రశాంతి, ఫీల్డ్ అసిస్టెంట్ నానిబాబులు హాజరయ్యారు. వీరితో పాటు పంచాయతీరాజ్, గ్రామ సచివాలయ సిబ్బంది, , డ్వాక్రా యానిమేటర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కూటమి ప్రభుత్వ ఇతర ముఖ్య నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని




# గాంధీజీ పుట్టిన దేశంలో మద్యం, మాదకద్రవ్యాలు వద్దు

పిఠాపురం (ప్రజా సీమ )

గాంధీజీ పుట్టిన దేశంలో మద్యం, మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలని మద్యం, మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీజీ జయంతి సందర్భంగా పిఠాపురం మండలం గోకివాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మద్యం, మాదకద్రవ్యాల కారణంగా యువత జీవితాలు నాశనమవుతున్నాయని, యువత దేశ సంపదగా భావించి వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను పరిపాలించాలే తప్ప, మద్యం తాగించే పరిస్థితులు కల్పించకూడదని కోరారు. గాంధీజీ జయంతి రోజున మాత్రమే మద్యం దుకాణాలు మూసివేసి, మిగిలిన రోజుల్లో మద్యాన్ని ఆదాయ వనరుగా చూడటం బాధాకరమన్నారు. ప్రతి కుటుంబం నుంచి యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా స్వయం నిషేధాన్ని పాటించి గాంధీజీ ఆశయాలను నెరవేర్చాలని కోరారు.కార్యక్రమంలో మద్యం, మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట నాయకులు లోడ సూరిబాబు, మిరియాల భీమరాజు, చెల్లూరి ప్రేమలత, కతేటి భవాని, వేమగిరి చిన్నారి, మరియమ్మ, గౌరీ, ఎసమ్మ, మరియ, వల్లూరి వీర సతీష్, వేమగిరి యేసుబాబు, సింగర్ బాబు, మర్తమ్మ, వేమగిరి యేసయ్య, బాబూరావు తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా జరిగింది.






# సిద్దవటం ఆయుర్వేద ఆసుపత్రి స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక

## సిద్దవటం ఆయుర్వేద వైద్యాధికారి ప్రసన్న కుమార్

సిద్దవటం ప్రజా సీమ

సిద్దవటం ఆయుర్వేద ఆసుపత్రి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆసుపత్రి, స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపికైనట్లు సిద్దవటం ఆయుర్వేద వైద్యాధికారి ప్రసన్న కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా డాక్టర్ ప్రసన్న కుమార్ అవార్డును అందుకున్నామన్నరురాష్ట్ర ప్రభుత్వం సిద్దవటం ఆయుర్వేద ఆసుపత్రిలోని పరిశు భ్రతను పరిశీలించి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆసుపత్రి, స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. ఆసుపత్రికి అవార్డు రావడం సంతోషకరమని ఆయన తెలిపారు.



